# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

క్రైం కౌంటర్ News ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

సంపుటి : 03 సంచిక : 93 శుక్రవారం 02-01-2026 పేజీలు : 4 వెల : 4/-

Website:- https://www.crimecounter.in/



తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## సైబరాబాద్ సీపీఓలో నూతన సంవత్సరం వేడుకలు.




ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

సైబరాబాద్ సీపీ డాక్టర్ యం. రమేష్, ఐపీఎస్...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి సైబరాబాద్: – 2026 నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ సైబరాబాద్ సీపీ డాక్టర్ యం. రమేష్, ఐపీఎస్., జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, ఐపీఎస్., డీసీపీలు, పోలీస్ సిబ్బందితో కలిసి గురువారం సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లోని ఆడిటోరియంలో కేక్ కట్ చేసి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ.. డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ముందస్తు ప్రణాళికతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా విధులు నిర్వర్తించిన సిబ్బందిని ముందుగా సీపీ అభినందించారు. పోలీస్ సిబ్బంది అంకితభావంతో పోలీసు విధులు నిర్వర్తించాలన్నారు. అలాగే ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ప్రజలందరికీ సీపీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్., బాలానగర్ డీసీపీ కె. సురేష్ కుమార్, ఐపీఎస్., మాదాపూర్ డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., క్రైమ్ డీసీపీ ముత్యం రెడ్డి, ఎస్బీ డీసీపీ వైవీఎస్ సుధీంద్ర, విమెన్ & చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహార్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సేవా పథకాలు దక్కించుకున్న చిలుకూరు వాసులు



క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు జనవరి 1 చిలుకూరు మండల రిపోర్టర్

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజక వర్గ చిలుకూరు మండల కేంద్రానికి చెందినటువంటి ఇద్దరు పోలీస్ అధికారులు రాష్ట్ర పోలీస్ శాఖ ప్రకటించిన సేవా పథకాలు జాబితాలో చిలుకూరుకు చెందిన ఇద్దరు పోలీస్ అధికారులు చోటు దక్కించుకున్నారు. మండలానికి గర్వకారణమయ్యారు. రాష్ట్ర పోలీస్ శాఖలు అత్యున్నతంగా భావించే మహోత్తమ సేవా పథకానికి సంక్రాంతి రవికుమార్ ఎంపికయ్యారు. ప్రస్తుతం సైబరాబాద్ సైబర్ విభాగంలో అదనపు ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న రవికుమార్. నిజాంబాద్ జిల్లా పిట్లం మండలంలో సబ్ ఇన్స్పెక్టర్గా తన సేవా ప్రస్థానాన్ని ప్రారంభించారు. అనేక సవాళ్లు ఎదుర్కొంటూ ఆయన అంచెలంచెలుగా ఉన్నత పదవులు అధిరోహించారు. విధుల పట్ల నిబద్ధత ఉంటే గౌరవాలు స్వయంగా వస్తాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అదేవిధంగా పోలీస్ ఉన్నత సేవా పథకానికి చిలుకూరుకు చెందిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కట్టెకోల వీరబాబు ఎంపికయ్యారు. 2010లో మహబూబ్నగర్ జిల్లా కల్వకుర్తిలో విధుల్లో చేరిన వీరబాబు ప్రస్తుతం మల్కాజ్గిరి ఎస్పీ కార్యాలయం పరిధిలో అల్వాలలో డిఐగా సేవలందిస్తున్నారు. ఇంతకుముందు సూర్యాపేట జిల్లాలో ఇంటిలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహించారు. ఇద్దరు అధికారులుకు జనవరి 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పథకాలు అందించనున్నట్లు సమాచారం. ఈ విషయంపై చిలుకూరు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన...



గుజ్జుల మహేష్ తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు..

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్: – గురువారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకున్న సందర్భంగా గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని సెక్రటేరియట్ లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ తెలియజేయడం జరిగిందని తెలిపారు.

## కల్వకుర్తి డివిజన్ పోలీస్ ల ఆధ్వర్యంలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు...





కేక్ కట్ చేసిన

కల్వకుర్తి డివిజన్ డిఎస్పి సాయి రెడ్డి వెంకట్ రెడ్డి.

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:–నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో. హైదరాబాద్ చౌరస్తాలో నూతన సంవత్సరం సందర్భంగా కల్వకుర్తి డిఎస్పి సాయిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని సిఐలు నాగార్జున. విష్ణువర్ధన్ రెడ్డి. ఎస్సైలు మాధవరెడ్డి. కృష్ణదేవ. రాజశేఖర్. సమక్షంలో నూతన సంవత్సరము సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. నూతన సంవత్సరము సందర్భంగా శుభాకాంక్షలు ఒకరికి ఒకరు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రియతమ నాయకుడివిగ్రహాలకు పాలాభిషేకాలంట



అమృతం

దొంగ స్వాముల పాదములకుపాలాభిషేకాలంట

పాల్లేక ఆకలితో అలమటించేశిశువుల రోదనలు మరిచిపోయినారా

ఆకలితో అలమటిస్తు కాటికి కాలు చాపినవృద్ధ రోగులను మరిచిపోయినారా

ఆయువు నిలబట్టాల్సిన క్షీరంఆవిరై పోతుంటె గోమాతపడిన బాధ మరిచిపోయినారా

లేగదూడల కడుపు కొట్టిపితికిన పాలను హీరో పోస్టర్లకిఅభిషేకాలు చేస్తూదూడల అరుపులు మరిచిపోయినారా

ఎంతోమంది ప్రాణాలు కాపాడేఅమృతాన్ని వృథా కాకుండాచూడాలని కోరుకుంటూ

రచన మంజుల పత్తిపాటిమాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లాతెలంగాణా రాష్ట్రం చరవాణి 9347042218

## అంబికా దర్బార్ బత్తి సరికొత్త ప్రొడక్ట్..

వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంబికా దర్బార్ బత్తి సంస్థ.. రాగస్వర సుప్రభాతం అనే వినూత్న అగర్‌బత్తి ప్రొడక్ట్‌ను తీసుకొచ్చింది. అయితే ఈ అగర్‌బత్తి ప్రొడక్ట్‌ను త్రిదండి చినజీయర్ స్వామి చేతుల మీదుగా ముచ్చింతల్‌లో ఆ సంస్థ ఆవిష్కరించింది. ఈ అగర్‌బత్తి బాక్స్ తెరిచిన వెంటనే ఆటోమేటిక్‌గా సుప్రభాత శ్లోకాలు వినిపించడం దీని ప్రత్యేకత. సువాసనతో పాటు మధురమైన శబ్దాన్ని మేళవించి రూపొందించిన ఈ ప్రొడక్ట్ భక్తులకు సరికొత్త భక్తి అనుభూతిని అందిస్తోందని ఆ సంస్థ వెల్లడించింది. “అమ్మను మర్చిపోలేము.. అంబికాను మర్చిపోలేము“.. “భగవంతునికి, భక్తునికి అనుసంధానమైనది.. మన అంబికా“ లాంటి యాడ్‌లతో ప్రతీ ఒక్క ఇంటినీ గత కొన్ని దశాబ్దాలుగా సుమధురంగా మార్చిన ప్రముఖ అగర్‌బత్తి తయారీ సంస్థ అంబికా..


2 లో


## జట్టుగా పనిచేసి విలువైన పోలీసు సేవలు అందించాలి.




ఎస్పీ నరసింహ ఐపీఎస్

క్రైమ్ కౌంటర్ న్యూస్ సూర్యాపేట జనవరి 01నూతన సంవత్సరం సందర్భంగా పోలీసు సిబ్బందికి పోలీసు కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపి విధుల నిర్వహణపై లక్ష్యాలు దిశా నిర్దేశం చేసిన ఎస్పీ నరసింహ ఐపిఎస్ 2026 నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారిని జిల్లా పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు తరపున శుభాకాంక్షలు తెలిపి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. డిసెంబర్ 31 వేడుకల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్టంగా విధులు నిర్వర్తించారని ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోలేదని అభినందించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించడం జరిగినది పోలీసు సిబ్బంది అంతా సమన్వయంతో ఒక జట్టుగా పనిచేయాలని ప్రజలకు విలువైన పోలీస్ సేవలు అందించాలని పోలీసు లక్ష్యాలు విధుల నిర్వహణను దిశా నిర్దేశం చేశారు. సంవత్సరం సిబ్బంది అంతా బాగా పనిచేశారని రాబోవు రోజుల్లో కూడా లక్ష్యంతో పనిచేసి వేగవంతమైన పోలీసు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారి వెంట అదనపు ఎస్పి లు రవీందర్ రెడ్డి జనార్దన్ రెడ్డి, డీఎస్పీలు ప్రసన్నకుమార్, శ్రీనివాస్ రెడ్డి, నరసింహ చారి, రవి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు వెంకటయ్య, రాజశేఖర్, నాగేశ్వరరావు, నరసింహారావు, రామకృష్ణారెడ్డి, శివశంకర్, చరమందరాజు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

## నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీస్ శాఖ



సీనియర్ ఎస్పీ గా పదోన్నతి పొందిన జిల్లా... ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ కి సిబ్బంది అందరూ శుభాకాంక్షలు తెలిపారు.

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా: – నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఈరోజు జిల్లా పోలీస్ కవాతు మైదానం నందు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు మరియు సిబ్బందితో కలిసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపిఎస్ మాట్లాడుతూ, గత సంవత్సరంలో జిల్లా పోలీస్ శాఖ ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయాలను స్మరించుకుంటూ, నూతన సంవత్సరంలో కూడా పోలీసు అధికారులు మరియు సిబ్బంది మరింత క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు నిష్పక్షపాతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ గారు పోలీసు సిబ్బందిని ఉద్దేశించి తెలిపారు. అలాగే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, వారి సమస్యలపై సానుకూల దృక్పథంతో స్పందించాలని కోరారు. నూతన సంవత్సరంతో పాటు జిల్లా ఎస్పీ కి సీనియర్ ఎస్పీగా పదోన్నతి పొందిన సందర్భంగా, జిల్లా పోలీస్ శాఖకు చెందిన పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ జిల్లా ఎస్పీ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. వారి నాయకత్వంలో జిల్లా పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో జిల్లా పోలీస్ శాఖ మరింత ప్రజాపక్షంగా, బాధ్యతాయుతంగా పనిచేసి జిల్లా అభివృద్ధి మరియు భద్రతలో కీలక పాత్ర పోషించాలని జిల్లా ఎస్పీ జానకి ఐపిఎస్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, గిరిబాబు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు జిల్లా పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఎస్ఐ బండి మోహన్

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనచైతన్య ట్రస్ట్ సభ్యులు

క్రైమ్ కౌంటర్ న్యూస్ హుజూర్ నగర్ జనవరి 01

సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ పాత బస్టాండ్ సెంటర్ లో అర్ధరాత్రి విధి నిర్వహణలో ఉన్న స్థానిక ఎస్ఐ,పోలీసు సిబ్బంది తో కేక్ కటింగ్ చేయించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనచైతన్య ట్రస్ట్ సభ్యులు. ఈ సందర్భంగా నూతన సంవత్సర వేడుకల్లో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని స్థానిక ఎస్ఐ బండి మోహన్ సూచించారు. నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


2 లో

## అంబికా దర్బార్ బత్తి సరికొత్త ప్రొడక్ట్..



వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంబికా దర్బార్ బత్తి సంస్థ.. రాగస్వర సుప్రభాతం అనే వినూత్న అగర్‌బత్తి ప్రొడక్ట్‌ను తీసుకొచ్చింది. అయితే ఈ అగర్‌బత్తి ప్రొడక్ట్‌ను త్రిదండి చినజీయర్ స్వామి చేతుల మీదుగా ముచ్చింతల్‌లో ఆ సంస్థ ఆవిష్కరించింది. ఈ అగర్‌బత్తి బాక్స్ తెరిచిన వెంటనే ఆటోమేటిక్‌గా సుప్రభాత శ్లోకాలు వినిపించడం దీని ప్రత్యేకత. సువాసనతో పాటు మధురమైన శబ్దాన్ని మేళవించి రూపొందించిన ఈ ప్రొడక్ట్ భక్తులకు సరికొత్త భక్తి అనుభూతిని అందిస్తోందని ఆ సంస్థ వెల్లడించింది. “అమ్మను మర్చిపోలేము.. అంబికాను మర్చిపోలేము“.. “భగవంతునికి, భక్తునికి అనుసంధానమైనది.. మన అంబికా“ లాంటి యాడ్‌లతో ప్రతీ ఒక్క ఇంటినీ గత కొన్ని దశాబ్దాలుగా సుమధురంగా మార్చిన ప్రముఖ అగర్‌బత్తి తయారీ సంస్థ అంబికా.. భక్తి ప్రపంచంలో సరికొత్త విప్లవానికి తెరలేపింది. హైదరాబాద్ శివారు శంషాబాద్ సమీపంలో ముచ్చింతల్‌లోని శ్రీరామనగరం (సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రం) వేదికగా.. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి దివ్య హస్తాలతో రాగస్వర సుప్రభాతం అనే వినూత్న ప్రొడక్ట్‌ను ఆవిష్కరించింది.సాధారణంగా అగర్‌బత్తి వెలిగిస్తే సువాసన వస్తుంది. కానీ అంబికా సంస్థ రూపొందించిన ఈ రాగస్వర సుప్రభాతం అగర్‌బత్తి బాక్స్ ఒక అద్భుతమైన అనుభూతిని అందిస్తుంది. ఈ బాక్స్‌ను తెరిచిన వెంటనే.. అందులోని ప్రత్యేక మ్యూజికల్ మెకానిజం ద్వారా శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం వినిపిస్తుంది. భక్తులు అగర్‌బత్తి వెలిగించక ముందే ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయేలా దాన్ని తయారు చేశారు.

**చినజీయర్ స్వామి మంగళాశాసనాలు:**

ఈ రాగస్వర సుప్రభాతం ఆవిష్కరించిన తర్వాత మాట్లాడిన చినజీయర్ స్వామి.. 125 ఏళ్లుగా అంబికా సంస్థ నాణ్యమైన సుగంధ ద్రవ్యాలతో భగవంతుడికి, భక్తుడికి అనుసంధానకర్తగా నిలుస్తోందని కొనియాడారు. దేవుడికి సమర్పించే ధూపం ముక్కుకు పరిమళాన్ని, కంటికి ఇంపును కలిగించాలని పేర్కొన్నారు. బాక్స్ తెరిచిన వెంటనే సుప్రభాతం వినిపించడం భక్తులకు ఒక కొత్త అనుభూతిని ఇస్తుందని చినజీయర్ స్వామి ఆశీర్వదించారు.

**రాగస్వర సుప్రభాతం ప్రత్యేకతలు:**

ఈ రాగస్వర సుప్రభాతం బాక్స్ తెరిచిన ప్రతిసారీ సుమారు 5 నిమిషాల పాటు పూర్తిగా సుప్రభాతం వినిపిస్తుంది. అగర్‌బత్తులు అయిపోయిన తర్వాత కూడా ఈ బాక్స్‌ను పూజా గదిలో మ్యూజిక్ ప్లేయర్‌గా ఉపయోగించుకోవచ్చు. వారంలోని ఏడు రోజులకు గానూ.. ఏడుగురు దేవతలకు సంబంధించిన ఏడు విభిన్న సువాసనలతో కూడిన ప్యాక్‌లను త్వరలోనే విడుదల చేయనున్నట్లు అంబికా సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ వినూత్న ప్రొడక్ట్ క్లాస్-1, క్లాస్-3 కింద పేటెంట్, ట్రేడ్ మార్క్ రిజిస్ట్రేషన్ పొందిందని చెప్పారు.

**అంబికా కృష్ణ హర్షం:**

ముచ్చింతల్ సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రంలో 108 దివ్యదేశాల సముఖంలో ఈ ఆవిష్కరణ జరగడం తన పూర్వజన్మ సుకృతమని అంబికా సంస్థల అధినేత అంబికా కృష్ణ వెల్లడించారు. నడిచే రామానుజాచార్యులుగా భావించే చినజీయర్ స్వామి చేతుల మీదుగా తమ కొత్త ప్రొడక్ట్ విడుదల కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అంబికా రామచంద్ర రావు, కార్తీక్ ఆలపాటి ఉన్నారు. ఈ ప్రొడక్ట్స్ త్వరలోనే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లోని అన్ని ప్రముఖ స్టోర్లలో, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకల్లో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి




**ఎస్ఐ బండి మోహన్**


**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనచైతన్య ట్రస్ట్ సభ్యులు**

క్రైమ్ కౌంటర్ న్యూస్ హుజూర్ నగర్ జనవరి 01

సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ పాత బస్టాండ్ సెంటర్ లో అర్ధరాత్రి విధి నిర్వహణలో ఉన్న స్థానిక ఎస్ఐ,పోలీసు సిబ్బంది తో కేక్ కటింగ్ చేయించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనచైతన్య ట్రస్ట్ సభ్యులు.ఈ సందర్భంగా నూతన సంవత్సర వేడుకల్లో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని స్థానిక ఎస్ఐ బండి మోహన్ సూచించారు.నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని....ఈ కొత్త సంవత్సరం సందర్భంగా, ప్రజలు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని, కొత్త ఆశలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను అన్నారు,జనచైతన్య ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ.. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ - పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజలను కాపాడే పనిలో నిమగ్నం అవుతూ ఫ్రెండ్లీ పోలీసులుగా వ్యవహరిస్తారు అన్నారు ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ సభ్యులు పారా సాయి, పిల్లి శివశంకర్, కుక్కడపు సాయి, ఇంజమూరి జయంత్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ మహిళలకు గుడ్‌న్యూస్..



మహిళా సాధికారత లక్ష్యంగా, రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సమాఖ్యల కోసం అత్యాధునిక వర్క్‌షెడ్ల నిర్మాణానికి రూ. 10 లక్షల చొప్పున నిధులు కేటాయించింది. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించనున్న ఈ షెడ్లు.. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. అయితే భూ సేకరణ సమస్య ఈ పథకానికి ప్రధాన అడ్డంకిగా మారింది. మహిళా సాధికారతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కేంద్రాల ఏర్పాటుకు పచ్చజెండా ఊపింది. ప్రతి గ్రామంలో మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో చిన్న తరహా పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు నిర్వహించుకునేందుకు వీలుగా అత్యాధునిక ‘వర్క్‌షెడ్ల‘ నిర్మాణానికి ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకోసం ఒక్కో షెడ్డుకు రూ. 10 లక్షల నిధులను కేటాయించింది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. ఈ వర్క్‌షెడ్లను జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించనున్నారు. ఒక్కో వర్క్‌షెడ్ కోసం 200 చదరపు గజాల స్థలం అవసరం. ఇందులో 569.75 చదరపు అడుగుల్లో స్లాబ్ నిర్మాణం చేపట్టాలి. 500 చదరపు అడుగుల విస్తీర్ణంలో విశాలమైన హాల్‌తో పాటు, వెలుతురు, గాలి కోసం రెండు తలుపులు, ఆరు కిటికీలు ఉండాలి. అలాగే ఆరు సీలింగ్ ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. మహిళా సమాఖ్యలు తమకు కావలసిన స్థలాన్ని ఎంపిక చేసుకుని పంచాయతీకి దరఖాస్తు చేయాలి. గ్రామసభ తీర్మానం అనంతరం ఎంపీడీవో పరిశీలించి, కలెక్టర్ ఆమోదంతో పంచాయతీరాజ్ శాఖ ఈ నిర్మాణాలను పూర్తి చేస్తుంది. ప్రభుత్వ సంకల్పం గొప్పదే అయినా.. క్షేత్రస్థాయిలో భూ సేకరణ సమస్య ఈ పథకానికి ప్రధాన అడ్డంకిగా మారింది. గ్రామాల్లో భూముల ధరలు ఆకాశాన్నంటుతుండటంతో, ప్రభుత్వం ఇచ్చే నిధులతో స్థల సేకరణ చేయడం అసాధ్యంగా కనిపిస్తోంది. చాలా గ్రామాల్లో ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయి. ఉన్న కొన్ని అసైన్డ్ భూములు న్యాయపరమైన వివాదాల్లో ఉన్నాయి. ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లోని గ్రామాల్లో భూమి సమస్య జఠిలంగా ఉంది. అటవీ నిబంధనల ప్రకారం అక్కడ శాశ్వత నిర్మాణాలు చేపట్టడానికి అటవీశాఖ అధికారులు అంగీకరించడం లేదు. నిర్దేశించిన గడువులోగా స్థలాలను గుర్తించి నిర్మాణాలు ప్రారంభించకపోతే ఉపాధి హామీ నిధులు తిరిగి వెళ్లిపోయే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపి భూ సమస్యలను పరిష్కరిస్తేనే ఈ వర్క్‌షెడ్లు కార్యరూపం దాల్చుతాయి. లేనిపక్షంలో మహిళా ఉపాధి కలగానే మిగిలిపోయే ఆస్కారం ఉంది.ఈ వర్క్‌షెడ్లు అందుబాటులోకి వస్తే మహిళలు టైలరింగ్, పచ్చళ్ల తయారీ, అప్పడాల తయారీ వంటి అనేక స్వయం ఉపాధి పనులను సామూహికంగా చేసుకునే అవకాశం కలుగుతుంది. తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కానుంది. మహిళలకు అదనపు ఆదాయం సమకూరనుంది.

## హైదరాబాద్ చరిత్రలో తొలిసారి..



హైదరాబాద్‌లో మద్యం అమ్మకాలు సరికొత్త రికార్డు సృష్టించాయి. హైదరాబాద్ చరిత్రలో తొలిసారి 2025 డిసెంబర్లో రూ. 5 వేల కోట్లకు పైగా మద్యం విక్రయాలు జరిగాయి. న్యూ ఇయర్ సందర్భంగా రెండు రోజుల్లో దాదాపు రూ.750 లిక్కర్ సేల్స్ జరిగినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నారు. 2023 డిసెంబర్‌లో నమోదైన రూ. 4,300 కోట్ల రికార్డును.. ఈ డిసెంబర్ బ్రేక్ చేసింది. కాగా, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికలు, న్యూ ఇయర్ వేడుకలు, మద్యం దుకాణాల సమయం పొడిగింపు వంటి కారణాలతో అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. తెలంగాణలో మద్యం అమ్మకాలు ప్రతి ఏటా రికార్డు సృష్టిస్తున్నాయి. హైదరాబాద్ నగరంలోనే ఇదివరకు ఎన్నడూ లేనంతగా మద్యం తాగేశారు మందుబాబులు. భాగ్యనగర చరిత్రలో తొలిసారిగా 2025 డిసెంబర్ నెలలో రికార్డు స్థాయిలో రూ. 5,100 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు వివరాలు వెల్లడించారు. మరోవైపు కొత్త ఏడాది సందర్భంగా డిసెంబర్ 30న దాదాపు రూ.375 కోట్లు, డిసెంబర్ 31న ఒక్క రాత్రిలో రూ. 350 కోట్లకు పైగా లిక్కర్ సేల్స్ జరిగినట్లు తెలుస్తోంది. మొత్తంగా డిసెంబర్ డివరి రెండు రోజుల్లో దాదాపు రూ. 750 కోట్లు మద్యం అమ్మకాలు జరిగాయని సమాచారం.

**గత రికార్డు బ్రేక్..**

కాగా, 2025 డిసెంబర్‌లో చివరి ఐదు రోజుల వ్యవధిలోనే రూ. 1,344 కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగాయని ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. ఇలా ఒకే నెలలో రూ. 5 వేల కోట్లకు మించి లిక్కర్ సేల్స్ జరగడం ఇదే తొలిసారి అని.. దీన్ని ఆల్‌టైం రికార్డ్‌గా పేర్కొంటున్నారు. 2023 డిసెంబర్‌లో నమోదైన మద్యం అమ్మకాల రికార్డు రూ. 4,300 కోట్లను ఈ డిసెంబర్ బ్రేక్ చేసింది. మద్యానికి డిమాండ్ పెరగడంతో.. సరఫరాలో ఇబ్బందులు లేకుండా ముందుగానే ఎక్సైజ్ శాఖ ప్రణాళికలు వేసింది.

**లిక్కర్ సేల్స్ పెరగడానికి కారణాలివే..**

2025 డిసెంబర్‌లో లిక్కర్ సేల్స్ పెరగడానికి పలు కారణాలు ఉన్నాయి. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నిక వేళ మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. దానికి తోడు న్యూఇయర్ వేడుకలు కూడా తోడయ్యాయి. అంతేకాకుండా కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా.. కొత్తగా ఏర్పాటైనా మద్యం షాపుల్లో అనేక రకాల మద్యం బ్రాండ్లు, ఫ్లేవర్లు అందుబాటులో ఉంచారట. దీని వల్ల కూడా న్యూఇయర్ వేడుకల వేళ అమ్మకాలు జోరుగా సాగినట్లు అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యం దుకాణాలు, ఒంటి గంట వరకు బార్లు తెరిచి ఉండేందుకు ఎక్సైజ్ శాఖ అనుమతించింది. అమ్మకాలు మరింత పెరగడానికి ఇవి దోహదం చేశాయి. లిక్కర్ సేల్స్ పెరగడంతో కొత్తగా ప్రారంభించిన మద్యం దుకాణాల యజమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా దీని వల్ల ఎక్సైజ్ శాఖకు గణనీయమైన ఆదాయం లభించిందని అధికారులు వెల్లడించారు.2025 డిసెంబర్‌లో మద్యం అమ్మకాలు రికార్డు క్రియేట్ చేయడం ఇది రెండో సారి. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా తెలంగాణలో.. డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 4వ తేదీ వరకు భారీగా మద్యం అమ్మకాలు జరిగాయి. నాలుగు రోజుల్లో దాదాపు రూ. 600 కోట్లకు పైగా మద్యం అమ్మకాలు జరిగినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే లిక్కర్ సేల్స్ 107 శాతం పెరిగాయని చెప్పారు. చలి పులి పంజా విసిరినా.. బీర్ల అమ్మకాలు జోరుగా సాగడం గమనార్హం. అందుకే నాలుగు రోజుల్లోనే 5.89 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయని అధికారులు చెప్పారు.

## న్యూ ఇయర్ వేడుకల్లో విషాదం..



హైదరాబాద్ జగద్గిరిగుట్టలో నూతన సంవత్సర వేడుకలు విషాదంగా మారాయి. మద్యం సేవించి, బిర్యానీ తిన్న 17 మంది స్నేహితుల్లో 16 మంది అస్వస్థతకు గురికాగా ఒకరు మృతి చెందారు. ఫుడ్ పాయిజనింగ్ లేదా కల్తీ మద్యం కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. హైదరాబాద్ జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానీనగర్‌లో నూతన సంవత్సర వేడుకలు పెను విషాదంగా మారాయి. 2026 కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ బుధవారం రాత్రి స్థానికంగా ఉండే 17 మంది స్నేహితులు, బంధువులు కలిసి ఒక బృందంగా వేడుకలు జరుపుకున్నారు. అయితే, ఈ ఆనందం కాసేపట్లోనే ఆవిరైపోయింది. బుధవారం రాత్రి ఏర్పాటు చేసుకున్న ఈ వేడుకల్లో అందరూ కలిసి మద్యం సేవించి, అనంతరం చికెన్ బిర్యానీ తిన్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత ఒకరి తర్వాత ఒకరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, కడుపునొప్పి, తలతిరగడం వంటి లక్షణాలతో వారంతా అపస్మారక స్థితికి చేరుకున్నారు. మొత్తం 17 మందిలో 16 మంది తీవ్రంగా అస్వస్థతకు గురికాగా.. వీరిలో పాండు (53) అనే వ్యక్తి ఆసుపత్రికి తరలించే లోపే ప్రాణాలు కోల్పోయారు. మిగిలిన 15 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వారిని తక్షణమే సూరారంలోని నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారంతా ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదానికి ప్రధాన కారణం ఏమిటనేది ఇప్పుడు మిస్టరీగా మారింది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఇది ‘ఫుడ్ పాయిజనింగ్‘ లేదా ‘కల్తీ మద్యం‘ వల్ల జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. వారు తిన్న బిర్యానీ ఎక్కడ నుంచి తెచ్చారు? అందులో వాడిన పదార్థాలు పాడైపోయాయా? లేక వారు సేవించిన మద్యం కల్తీదా? అనే కోణంలో జగద్గిరిగుట్ట పోలీసులు విచారణ చేపట్టారు. క్లూస్ టీం సభ్యులు ఘటనా స్థలం నుంచి ఆహారం మరియు మద్యం నమూనాలను సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు.ఒకేసారి 15 మంది అపస్మారక స్థితిలోకి వెళ్లడం, ఒకరు మృతి చెందడంతో భవానీనగర్ ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి. నూతన సంవత్సర ఆరంభంలోనే ఇలాంటి ఘటన జరగడం పట్ల స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి వద్ద బాధితుల బంధువుల రోదనలు మిన్నంటాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధితుల రక్త నమూనాల నివేదిక వస్తేనే ఈ విషాదానికి అసలు కారణం తెలుస్తుందని వైద్యులు వెల్లడించారు.

## జర్మనీలో అగ్నిప్రమాదం..



జర్మనీలో ఉన్నత చదువులు అభ్యసిస్తున్న జనగామ జిల్లాకు చెందిన తెలుగు విద్యార్థి హృతిక్ రెడ్డి, అగ్నిప్రమాదం నుంచి తప్పించుకునే క్రమంలో భవనం పైనుంచి దూకి మృతి చెందారు. నూతన సంవత్సరంలో శుభాకాంక్షలు ఆశించిన తల్లిదండ్రులకు కుమారుడి మరణవార్త పిడుగుపాటులా మారింది. ఇటీవల అమెరికాలోనూ ఇద్దరు తెలుగు విద్యార్థినులు రోడ్డు ప్రమాదంలో మరణించడం విషాదాన్ని నింపింది. మెరుగైన భవిష్యత్తు కోసం ఖండాంతరాలు దాటి వెళ్లిన ఓ తెలుగు విద్యార్థి, విధి ఆడిన వింత నాటకానికి బలైపోయాడు. తెలంగాణలోని జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన తోకల హృతిక్ రెడ్డి ఉన్నత చదువుల నిమిత్తం జర్మనీకి వెళ్లారు. అక్కడ ఒక అపార్ట్‌మెంట్‌లో ఉంటూ చదువు కొనసాగిస్తున్నారు. బుధవారం రాత్రి (స్థానిక కాలమానం ప్రకారం) హృతిక్ రెడ్డి ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో ఒక్కసారిగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు వేగంగా వ్యాపించడంతో భయాందోళనకు గురైన హృతిక్ రెడ్డి మంటల నుంచి తప్పించుకునే క్రమంలో ప్రాణాలు కాపాడుకోవడానికి భవనం పైనుంచి కిందికి దూకేశారు. దురదృష్టవశాత్తు, కిందికి దూకిన సమయంలో ఆయన తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ మార్గమధ్యలోనే హృతిక్ రెడ్డి పరిస్థితి విషమించి కన్నుమూశారు. నూతన సంవత్సరారంభంలో కుమారుడి నుంచి శుభాకాంక్షలు వస్తాయని ఆశించిన తల్లిదండ్రులకు, అతను ఇక లేడన్న వార్త పిడుగుపాటులా తగిలింది. హృతిక్ రెడ్డి మరణవార్త మల్కాపూర్ గ్రామంలో విషాద ఛాయలు నింపింది. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడు విదేశీ గడ్డపై ప్రాణాలు కోల్పోవడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.తమ కుమారుడి భౌతిక కాయాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం, విదేశీ వ్యవహారాల శాఖను కోరుతున్నారు. ఈ అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై జర్మనీ పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు అందాల్సి ఉంది.కాగా, ఇటీవల అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థినులు మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఉన్నత చదువుల కోసం కాలిఫోర్నియా వెళ్లిన మేఘన, భావన ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురవడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. మేఘన గార్ల మీసేవ నిర్వాహకుడు నాగేశ్వరరావు కుమార్తె కాగా... భావన ముల్కనూరు ఉప సర్పంచ్ కోటేశ్వరరావు కుమార్తె. మెరుగైన భవిష్యత్తు కోసం విదేశాలకు వెళ్లిన తమ బిడ్డలు శవాలై వస్తున్నారన్న వార్తతో ఆ కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి.



# న్యూజిలాండ్ సిరీస్‌కు రిషభ్ పంత్ దూరం..



ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో రిషభ్ పంత్ నిరాశాజనక ప్రదర్శన చేస్తున్నాడు. దీంతో అతడు న్యూజిలాండ్ వన్డే సిరీస్‌కు దూరమయ్యే అవకాశాలున్నాయని విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఇప్పటికే టీ20 వరల్డ్ కప్‌లోనూ పంత్‌కు చోటు దక్కలేదు. ఈ నేపథ్యంలో తాజాగా రిషభ్ పంత్ పెట్టిన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలు.. జట్టులో తాను లేను అనే సంకేతాలు ఇస్తున్నాడని క్రికెట్ విశ్లేషకులు డీకోడ్ చేస్తున్నారు. కాగా, త్వరలో న్యూజిలాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌కు జట్టును బీసీసీఐ ప్రకటించనుంది. ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో సీనియర్ ప్లేయర్లందరూ అద్భుత ప్రదర్శన చేస్తున్నారు. రుతురాజ్ గైక్వాడ్, మహ్మద్ షమీ, దేవ్‌దత్ పడిక్కల్, సర్ఫరాజ్ ఖాన్ వంటి వారు బీసీసీఐ సెలెక్టర్ల దృష్టిలో పడటానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ సీనియర్ ఆటగాడు రిషభ్ పంత్ ప్రదర్శన మాత్రం అంతంతమాత్రంగానే ఉంది. ఢిల్లీ జట్టు కెప్టెన్ వ్యవహరిస్తున్న పంత్ ఇప్పటి వరకు జరిగిన 5 మ్యాచ్‌ల్లో ఒక అర్ధ సెంచరీ మాత్రమే నమోదు చేశాడు. గుజరాత్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో 79 బంతుల్లో 70 పరుగులు చేశాడు. మిగతా మ్యాచ్‌ల్లో 5, 22, 24 పరుగులు మాత్రమే చేయగలిగాడు. దీంతో త్వరలో న్యూజిలాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్‌లో పంత్ ఆటడం కష్టమే అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే పంత్ కూడా జట్టులో తాను లేను అనే హింట్ ఇస్తున్నాడని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. ఇటీవల బీసీసీఐ ప్రకటించిన టీ20 వరల్డ్ కప్ జట్టులో రిషభ్ పంత్ పేరు లేదు. అంతేకాకుండా ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో భారత జట్టులో అతడి పేరున్నా.. తుది జట్టులో చోటు దక్కలేదు. ఇక న్యూజిలాండ్ సిరీస్‌కు కూడా పంత్ ఉండడనే వార్తలు వస్తున్నాయి. ఒకవేళ పంత్‌కు ఈ సిరీస్‌లో అవకాశం దక్కినా.. తుది జట్టులో చోటు దక్కేలా లేదని క్రికెట్ విశ్లేషకులు బావిస్తున్నారు. ఇదే విషయంపై స్వయంగా పంత్ హింట్ ఇచ్చాడని తెలుస్తోంది. న్యూఇయర్ సందర్భంగా పంత్ పెట్టిన పలు ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలు ఈ చర్చకు దారి తీశాయి. ఇక అతడు పెట్టిన టైమింగ్ కూడా ఈ వాదనలకు బలం చేకూర్చుతోందని అంటున్నారు.

'2025లో నేను నేర్చుకున్న గుణపాఠాలు'

పంత్.. ఇన్‌స్టాగ్రామ్‌లో తన ఫొటో పెట్టి '2025లో నేను నేర్చుకున్న గుణపాఠాలు' అని క్యాప్షన్ పెట్టాడు. సాధారణంగా ఇలాంటి పోస్టులు.. పరిస్థితుల వల్ల మైండ్‌సెట్ మారినప్పుడు, మన చేతిలో ఉన్న పనులపైనే దృష్టి పెట్టాలనుకున్నప్పుడు, ఇతరులతో పోల్చుకోవడం ఆపేసినప్పుడు పెడతారు. అయితే రిషభ్ పంత్ మాత్రం.. వన్డే టీమ్ నుంచి తనను తీసేశారని తనకు అర్థమయ్యే.. ఈ పోస్టు పెట్టాడని క్రికెట్ విశ్లేషకులు డీకోడ్ చేస్తున్నారు. అయితే ఆ స్టోరీలు పెట్టడంలో అసలు ఉద్దేశం ఏమిటో పంత్ మాత్రమే చెప్పగలడు.కాగా, జట్టులో వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ స్థానం ఫిక్స్ అయిందని, బ్యాకప్ పోజిషన్ కోసం పంత్‌కు బదులు ఇషాన్ కిషన్‌ను తీసుకునే విషయంపై బీసీసీఐ సమాలోచనలు చేస్తోందని పేర్కొంటున్నారు. విజయ్ హజారే ట్రోఫీలో ఇషాన్ ప్రదర్శన ఇందుకు దోహదం చేసిందని చెబుతున్నారు. మరి బీసీసీఐ ప్రకటించే జట్టులో ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# క్రికెట్ ఫ్యాన్స్‌కు 2026లో ఫుల్ మీల్స్..



క్రికెట్ అభిమానులకు 2026లో పండుగే! ఈ ఏడాది ఐసీసీ నుంచి ఐపీఎల్ వరకు వివిధ టోర్నమెంట్లు ఫుల్ మీల్స్ వడ్డించనున్నాయి. జనవరిలో న్యూజిలాండ్‌తో సిరీస్‌తో టీమిండియా 2026 ప్రయాణం మొదలు కానుంది. ఆ తర్వాత ఫిబ్రవరి-మార్చిలో భారత్, శ్రీలంక వేదికగా జరగనున్న టీ20 ప్రపంచకప్ టీమిండియా ఆడుతుంది. ఇక ఆ తర్వాత ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం కానుంది. అనంతరం ఇంగ్లాండ్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, వెస్టిండీస్‌లతో పలు సిరీస్‌లు, టోర్నమెంట్‌లో టీమిండియా ఆడనుంది. 2026లో అభిమానులకు ఫుల్ ఎంటర్‌టైన్మెంట్ మీల్స్ వడ్డించనుంది క్రికెట్. ఐసీసీ, ద్వైపాక్షిక సిరీస్‌లు.. ఐపీఎల్ వంటి టోర్నీలతో జనవరి నుంచి డిసెంబర్ దాకా ప్యాక్ అయిపోయిది. త్వరలో న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరగబోయే వైట్-బాల్ సిరీస్‌తో టీమిండియా.. 2026 జర్నీ ప్రారంభించనుంది. అనంతరం శ్రీలంకతో కలిసి భారత్ ఆతిథ్యమిస్తున్న ఐసీసీ టి20 ప్రపంచ కప్‌లో ఢిఫెండింగ్ ఛాంపియన్స్‌గా బరిలోకి దిగనుంది టీమిండియా. 2026 మధ్యలో ఇంగ్లాండ్ పర్యటన ఉంటుంది. కాగా, కొన్ని సిరీస్‌లకు సంబంధించిన మ్యాచ్‌ల వారీ షెడ్యూల్స్ ఇంకా బోర్డుల నుంచి వెలువడాల్సి ఉంది. ఇప్పటివరకు వెలువడిన షెడ్యూళ్ల ప్రకారం.. ఎప్పుడెప్పుడు ఏయే సిరీస్‌లు, టోర్నమెంట్‌లు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

**టీమిండియా షెడ్యూల్ 2026..**

2026 జనవరి

న్యూజిలాండ్..

భారత్ పర్యటన (3 వన్డేలు ం 5 టీ20లు)

వన్డేలు

జనవరి 11: 1వ వన్డే వడోదర

జనవరి 14: 2వ వన్డే ు రాజ్‌కోట్

జనవరి 18: 3వ వన్డే ు ఇండోర్

టీ20లు

జనవరి 21: 1వ టీ20 ు నాగ్‌పూర్

జనవరి 23: 2వ టీ20 ు రాయ్‌పూర్

జనవరి 25: 3వ టీ20 ు గౌహతి

జనవరి 28: 4వ టీ20 ు విశాఖపట్నం

జనవరి 31: 5వ టీ20 ు తిరువనంతపురం

2026 ఫిబ్రవరి, మార్చి

ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ (భారత్, శ్రీలంక) జరుగుతుంది.

2026 ఏప్రిల్, మే

2026 మార్చి 26 నుంచి మే 31 వరకు ఐపీఎల్ విండో షెడ్యూల్ చేశారు. దీంతో ఏప్రిల్, మే నెలల్లో టీమిండియా అంతర్జాతీయ క్యాలెండర్ ఖాళీగా ఉంటుంది.

2026 జూన్ ఆఫ్ఘనిస్తాన్.. భారత్ పర్యటన (1 టెస్ట్ ం 3 వన్డేలు; తేదీలు ఇంకా ప్రకటించలేదు)

2026 జూలై

భారత్.. ఇంగ్లాండ్ పర్యటన (5 టీ20లు ం 3 వన్డేలు)టీ20లు

జూలై 1 ు చెస్టర్-లే-స్ట్రీట్

జూలై 4 ు మాంచెస్టర్

జూలై 7 ు నాటింగ్‌హామ్

జూలై 9 ు బ్రిస్టల్

జూలై 11 ు సౌతాంప్టన్

వన్డేలు

జూలై 14 ు బర్మింగ్‌హామ్

జూలై 16 ు కార్డిఫ్

జూలై 19 ు లార్డ్స్

2026 ఆగస్టు

శ్రీలంకలో.. భారత్ పర్యటన (2 టెస్టులు; తేదీలు ఇంకా ప్రకటించలేదు)

2026 సెప్టెంబర్

బంగ్లాదేశ్‌లో భారత పర్యటన (3 వన్డేలు ం 3 టి20లు; తేదీలు ఇంకా ప్రకటించలేదు)

2026 సెప్టెంబర్ఉఅక్టోబర్

ఆఫ్ఘనిస్తాన్.. భారత్ పర్యటన (3 టీ20లు)

వెస్టిండీస్.. భారత్ పర్యటన (3 వన్డేలు ం 5 టీ20లు; తేదీలు ఇంకా ప్రకటించలేదు)

సప్టెంబర్ 19 ఉ అక్టోబర్ 4, 2026 ు ఆసియా క్రీడలు (జపాన్). ఆసియా క్రీడల్లో టీ20 ఫార్మాట్‌లో టీమిండియా భాగం అయ్యే అవకాశం ఉంది.

2026 అక్టోబర్ ఉనవంబర్

(అక్టోబర్ చివర్లో) న్యూజిలాండ్‌లో భారత పర్యటన (2 టెస్టులు ం 3 వన్డేలు ం 5 టి20లు; తేదీలు ఇంకా ప్రకటించలేదు)

2026 డిసెంబర్

శ్రీలంక.. భారత్ పర్యటన (3 వన్డేలు ం 3 టి20లు; తేదీలు ఇంకా ప్రకటించలేదు)

ఇవే కాకుండా టీమిండియా ఇంకా కొన్ని సిరీస్‌లు ఆడే అవకాశం ఉందు. ఐసీసీ ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్ కింద.. పర్యటనకు ముందు వివిధ క్రికెట్ బోర్డులు మ్యాచ్‌ల వారీగాతేదీలు, వేదికలను ఖరారు చేస్తాయి.

# మైకెల్ వాన్ వార్నింగ్




ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ యాషెస్ సిరీస్ ఆఖరి టెస్టు ప్రారంభానికి ముందు బెన్ స్టోక్స్, మెక్‌కల్లమ్‌ను హెచ్చరించాడు. సిడ్నీ టెస్టు ఇంగ్లండ్ క్రికెట్ భవిష్యత్తును నిర్ణయించనుంది. బాక్సింగ్ డే టెస్టు విజయం ఆత్మవిశ్వాసాన్ని పెంచినా, అది పూర్తిస్థాయి టెస్ట్ విజయం కాదని, సిడ్నీలో జరిగే ఆఖరి యాషెస్ టెస్ట్ అసలు పరీక్షగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మ్యాచ్‌లో ఓటమి జట్టు నాయకత్వంపై నిజాయితీగల చర్చలకు దారితీయవచ్చని వాన్ హెచ్చరించారు. ఇంగ్లండ్ క్రికెట్ భవిష్యత్తును నిర్ణయించే మ్యాచ్‌గా సిడ్నీ టెస్టు మారవచ్చని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ హెచ్చరించాడు. బాక్సింగ్ డే టెస్టులో వచ్చిన విజయంతో ఇంగ్లండ్ జట్టుకు ఆత్మవిశ్వాసం పెరిగినా, అది పూర్తిస్థాయి టెస్ట్ విజయం కాదని, సిడ్నీలో జరిగే ఆఖరి యాషెస్ టెస్ట్ అసలు పరీక్షగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డాడు. సిరీస్ ఆరంభంలోని తొలి మూడు టెస్టుల్లో ఇంగ్లండ్ దారుణంగా విఫలమై యాషెస్ కోల్పోయింది. అయితే ఎంసీజీలో బౌలర్లకు అనుకూలంగా మారిన పిచ్‌పై ఇంగ్లండ్ రాణించింది. ఆ మ్యాచ్‌లో మొత్తం 36 వికెట్లు పడగా, అన్నీ ఫాస్ట్ బౌలర్లకే దక్కాయి. రెండు రోజుల్లోనే మ్యాచ్ ముగియడంతో అది నిజమైన టెస్ట్ క్రికెట్ కంటే లాటరీలా అనిపించిందని వాన్ వ్యాఖ్యానించాడు.సిడ్నీ టెస్టు ప్రాముఖ్యతను ప్రత్యేకంగా ప్రస్తావించిన వాన్, మెల్‌బోర్న్ విజయం మంచి మోరల్ బూస్ట్ ఇచ్చినా, అది ఇంగ్లండ్ జట్టు నిజమైన పురోగతిని చూపించలేదన్నారు. "ఇది రెండు రోజుల మ్యాచ్ కాకూడదు. ఇక్కడ గట్టి పోరాటం చేసి గెలిస్తేనే స్టోక్స్ఉమెక్కల్లమ్ కాంబినేషన్ నిజంగా ముందుకు వెళ్తుందనడానికి ఆధారంగా ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశాడు. ఎంసీజీలో వచ్చిన విజయం 2011 తర్వాత ఆస్ట్రేలియాలో ఇంగ్లండ్ సాధించిన తొలి టెస్ట్ విజయం కావడం గమనార్హం. ఈ గెలుపుతో 5,000 రోజులకు పైగా సాగిన నిరీక్షణకు ఇంగ్లండ్ ముగింపు పలికింది. బ్రెండన్ మెక్కల్లమ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంగ్లండ్ 45 టెస్టులు ఆడి, 25 గెలిచి 17 ఓడింది.అయితే సిడ్నీలో భారీ ఓటమి ఎదురైతే జట్టు నాయకత్వంపై నిజాయితీగల చర్చలు తప్పవని వాన్ హెచ్చరించాడు. "స్టోక్స్, బాజ్ (మెక్కల్లమ్) కొనసాగుతారని నాకు అనుమానం లేదు. కానీ సిడ్నీలో పూర్తిగా తుడిచిపెట్టుకుపోతే, లోతైన ఆత్మపరిశీలన అవసరం. కొన్ని తప్పులు జరిగాయని అంగీకరించకపోతే ముందుకు వెళ్లడం కష్టం" అని అన్నాడు. అతి వేగంగా మార్పులు చేయడం సరైన మార్గం కాదని, కానీ తప్పులను ఒప్పుకుని పరిపక్వతతో ముందుకు సాగాలని వాన్ సూచించాడు. జట్టు మాటల్లో, ఆటలో మరింత మెచ్యూరిటీ అవసరమని, అలా చేస్తేనే స్టోక్స్ఉమెక్కల్లమ్ కాంబినేషన్ బలంగా కొనసాగుతుందని అభిప్రాయపడ్డాడు.

# హైదరాబాద్‌పై కృనాల్ పాండ్య ర్యాంపేజ్..



ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో సెంచరీల వర్షం కురుస్తోంది. తొలిరోజు నుంచే సీనియర్లు, జూనియర్లు అని తేడా లేకుండా శతకాలు బాదుతున్నారు. తాజాగా ఆ జాబితాలోకి టీమిండియా స్టార్ కృనాల్ పాండ్య చేరిపోయాడు. బుధవారం (డిసెంబర్ 31) హైదరాబాద్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో.. 63 బంతుల్లో 109లి పరుగులు చేశాడు ఈ బరోడా కెప్టెన్. దీంతో హైదరాబాద్‌కు.. బరోడా 418 పరుగుల భారీ లక్ష్యం నిర్దేశించింది. అయితే 380కే హైదరాబాద్ కుప్పకూలింది. దీంతో 37 పరుగులతో బరోడా విజయం సాధించింది. విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో తొలి రోజు నుంచే సెంచరీల మీద సెంచరీలు నమోదవుతున్నాయి. మొదటి రోజు సీనియర్ స్టార్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మతో పాటు యంగ్ ప్లేయర్లు వైభవ్ సూర్యవంశీ, షాకిబుల్ గని వంటి వారు శతక ప్రదర్శనలు చేశారు. ఒక్కరోజే అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు మూడు సార్లు బ్రేక్ కావడం గమనార్హం. ఆ తర్వాత వరుసగా సెంచరీలు నమోదవుతున్నాయి. డిసెంబర్ 31న ఒక్కరోజులోనే దాదాపు 15 మంది సెంచరీలు చేయడం గమనార్హం. అందులో హైదరాబాద్ జట్టుపై టీమిండియా స్టార్ కృనాల్ పాండ్య చేసిన ప్రదర్శన గురించే అందరూ మాట్లాడుకుంటున్నారు. కెప్టెన్ కృనాల్ సూపర్ సెంచరీతో బరోడా జట్టు 417 పరుగులు చేసి.. హైదరాబాద్‌కు భారీ టార్గెట్ విధించింది. చివరికి 37 పరుగుల తేడాతో విజయం సాధించింది. ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో కృనాల్ పాండ్య ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. ఐపీఎల్ 2026కు ముందు ఆర్సీబీ జట్టుకు ఇది మంచి విషయమే అని చెప్పాలి. అయితే ఎప్పుడూ బంతితో మ్యాజిక్ చేసే కృనాల్.. ఈ డొమెస్టిక్ టోర్నీలో బ్యాటుతో మెరుపులు మెరిపిస్తున్నాడు. ఈ టోర్నీలో వరుసగా బెంగాల్‌పై (63), ఉత్తర్‌ప్రదేశ్‌పై (77) అర్ధ సెంచరీలు చేశాడు. తాజాగా హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో చెలరేగిపోయాడు. 63 బంతుల్లో 18 ఫోర్లు, ఒక సిక్సుతో 109లి పరుగులు చేశాడు.బరోడా ఓపెనర్లు నిత్యా పాండ్యా (122), అమిత్ పాసి (127) కూడా సెంచరీలు చేశారు. అమిత్ పాసి ఔట్ అయ్యాక క్రీజులోకి దిగిన కృనాల్.. స్కోరు బోర్డును పరుగెత్తించాడు. అయితే మధ్యలో జితేశ్ శర్మ, విష్ణు సోలంకి డకౌట్ అయినా.. ఆ తర్వాత వచ్చిన భాను పానియా (42).. కృనాల్‌తో స్ట్రైక్ రొటేట్ చేశాడు. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి బరోడా 417 పరుగుల చేసింది. బరోడా బ్యాటర్ల ధాటికి హైదరాబాద్ బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. కెప్టెన్ మిలింద్ 2, త్యాగరాజన్, వరుణ్ గౌడ్ తలో వికెట్ పడగొట్టారు.ఆ తర్వాత భారీ లక్ష్యంతో ఛేజింగ్‌కు దిగిన హైదరాబాద్ మొదట్లోనే పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది.

# న్యూ ఇయర్‌లోకి విరాట్ కోహ్లి స్పెషల్ ఎంట్రీ..




నూతన సంవత్సరానికి కుటుంబంతో కలిసి స్వాగతం పలికిన విరాట్ కోహ్లీ, 2026లోకి అడుగుపెడుతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. త్వరలో మైదానంలోకి దిగనున్న కోహ్లీ, భారత్ - న్యూజిలాండ్ వన్డే సిరీస్‌లో అంతర్జాతీయ క్రికెట్‌లో 28,000 పరుగులు పూర్తి చేసి ప్రపంచ రికార్డు సృష్టించే అవకాశం ఉంది. లిస్ట్ - ఏ క్రికెట్‌లోనూ 16 వేల పరుగులు అత్యంత వేగంగా పూర్తి చేసిన ఘనత సాధించాడు. జనవరి 11 నుంచి భారత్ - న్యూజిలాండ్ వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. ప్రపంచవ్యాప్తంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న ఈ వేళ భారత క్రికెట్ సూపర్‌స్టార్ విరాట్ కోహ్లీ కూడా తన 2026ను కుటుంబంతో కలిసి ఆనందంగా ఆరంభించాడు. భార్య అనుష్క శర్మతో కలిసి గడిపిన క్షణాలను గుర్తు చేస్తూ, కోహ్లీ చేసిన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. "నా జీవిత భాగస్వామితో 2026లోకి అడుగుపెడుతున్నాను" అంటూ కోహ్లీ షేర్ చేసిన ఈ పోస్ట్‌కు గంటలోపే దాదాపు 40 లక్షల లైక్స్ రావడం విశేషం. 2025కి ఇది కోహ్లీ చేసిన చివరి పోస్ట్ కావడంతో, అభిమానుల్లో మరింత ఆసక్తి రేపింది. ప్రస్తుతం క్రికెట్‌కు కొద్దిపాటి విరామం తీసుకున్న కోహ్లీ, త్వరలోనే మళ్లీ మైదానంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నాడు. కుటుంబంతో క్వాలిటీ టైమ్ గడిపిన అనంతరం, కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీతో పాటు భారత్ ఉ న్యూజిలాండ్ వన్డే సిరీస్ కోసం అందుబాటులోకి రానున్నాడు. జనవరి 11 నుంచి ప్రారంభమయ్యే ఈ సిరీస్‌పై ఇప్పటికే క్రికెట్ అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. ఈ సిరీస్‌లో కోహ్లీ మరో చరిత్రాత్మక ఘనతను అందుకునే అవకాశం ఉంది. అంతర్జాతీయ క్రికెట్‌లో 28,000 పరుగులు పూర్తి చేయడానికి అతనికి కేవలం 25 పరుగులే కావాలి. ఈ మైలురాయిని చేరుకుంటే, కోహ్లీ అత్యంత వేగంగా 28 వేల పరుగులు చేసిన బ్యాటర్‌గా ప్రపంచ రికార్డు సృష్టిస్తాడు. ఇప్పటివరకు ఈ ఘనత సాధించినవారు కేవలం ఇద్దరే.. సచిన్ టెండూల్కర్ 644 ఇన్నింగ్స్‌లు, కుమార సంగక్కర 666 ఇన్నింగ్స్‌లు. కోహ్లీ మాత్రం ఇప్పటికే 623 ఇన్నింగ్స్‌లోనే 27,975 పరుగులు సాధించాడు.అంతేకాదు, ఇటీవల ఢిల్లీ తరఫున ఆడిన మ్యాచ్‌ల్లో కోహ్లీ అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. వరుసగా 131, 77 పరుగులు చేసి తన క్లాస్‌ను మరోసారి చూపించాడు. అదే సమయంలో లిస్ట్-ఏ క్రికెట్‌లో 16,000 పరుగులు అత్యంత వేగంగా పూర్తి చేసిన ఆటగాడిగా కూడా కోహ్లీ రికార్డు సృష్టించాడు. ఈ ఘనతను అతను కేవలం 330 ఇన్నింగ్స్‌ల్లోనే అందుకోవడం విశేషం. ఇంతకుముందు ఈ రికార్డు సచిన్ టెండూల్కర్ పేరిట ఉండేది (391 ఇన్నింగ్స్‌లు).బీసీసీఐ వర్గాల సమాచారం ప్రకారం, న్యూజిలాండ్ వన్డే సిరీస్ కోసం భారత జట్టు జనవరి 8 నాటికి వడోదర చేరుకోనుంది.




# దేవుడా.. ఓ మంచి దేవుడా..



ప్రస్తుతం టాలీవుడ్ లో 'రీ-రిలీజ్' ట్రెండ్ నడుస్తోంది. గతంలో వచ్చిన బ్లాక్ బస్టర్ సినిమాలు, కల్ట్ క్లాసిక్ చిత్రాలను మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఆధునిక హంగులతో 4ఖ ఫార్మాట్‌లో రీమాస్టర్ చేసి, డాల్బీ అట్మాస్ సౌండ్ తో థియేటర్లలో విడుదల చేస్తున్నారు. ఇప్పటికే అనేక తెలుగు సినిమాలు రీరిలీజ్ అయ్యాయి. వాటిల్లో చాలా వరకూ ప్రేక్షకాదరణ పొందాయి. బాక్సాఫీస్ దగ్గర కొత్త సినిమాల స్థాయిలో కలెక్షన్స్ రాబట్టాయి. ఈ క్రమంలో ఇప్పుడు న్యూయ్ ఇయర్ కానుకగా 'నువ్వు నాకు నచ్చావ్ ' మూవీ రీ-రిలీజ్ అయింది. ఈ సినిమాకి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు మీకోసం... ఎన్నిసార్లు చూసిన బోర్ కొట్టని సినిమాలలో ' నువ్వు నాకు నచ్చావ్ !' ఒకటి. రెండున్నర దశాబ్దాల క్రితం రిలీజైన ఈ కామెడీ చిత్రం.. కల్ట్ క్లాసిక్ గా, ప్రేక్షకుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఇన్నేళ్ల తర్వాత కూడా టీవీల్లో టెలికాస్ట్ ప్రతీసారి డీసెంట్ టీఆర్పీ వస్తుందంటే.. ఈ సినిమాకి ఫ్యామిలీ ఆడియన్స్ లో ఉన్న కల్ట్ ఫాలోయింగ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. అలాంటి చిత్రాన్ని మరోసారి అత్యాధునిక హంగులతో బిగ్ స్క్రీన్ మీదకు తీసుకొచ్చారు. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ జనవరి 1న రీ-రిలీజ్ చేశారు.విక్టరీ వెంకటేష్ హీరోగా విజయ్ భాస్కర్ దర్శకత్వంలో 'నువ్వు నాకు నచ్చావ్' సినిమా తెరకెక్కింది. స్రవంతి రవికిషోర్ నిర్మించిన ఈ చిత్రానికి త్రివిక్రమ్ శ్రీనివాస్ కథ - మాటలు అందించారు. ఇందులో ఆర్తి అగర్వాల్ హీరోయిన్ గా నటించగా.. ప్రకాష్ రాజ్, చంద్రమోహన్, సుహాసిని, సునీల్, బ్రహ్మానందం, ఎంఎస్ నారాయణ, పృథ్వీ, ఆశా షైనీ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. వెంకీ కామెడీ టైమింగ్, త్రివిక్రమ్ మార్క్ పంచ్ డైలాగులు, కామెడీ సన్నివేశాలు, కోటి పాటలు ఈ సినిమాలో హైలైట్ గా నిలిచాయి. సినిమాలో ప్రకాష్ రాజ్ ఫ్యామిలీ అంతా కలిసి భోజనానికి కూర్చొన్న సమయంలో, దేవుడిపై వెంకటేష్ ప్రార్థన సీన్.. ఆ తర్వాత "దేవుడా ఓ మంచి దేవుడా" అంటూ ప్రకాష్ రాజ్ అమ్మపై చదివే కవిత ఎవర్ గ్రీన్ అనే చెప్పాలి. థియేటర్లలో ఈ సన్నివేశానికి ప్రేక్షకులు పగలబడి నవ్వారు. ఇప్పటికీ ఆ సీన్ గుర్తొస్తే ఎవరికైనా వెంటనే నవ్వొచ్చేస్తుంది. సినిమాలో అంతలా పేలిన ఆ ఒక్క సన్నివేశాన్ని పూర్తి చేయడానికి దర్శకుడు విజయ్ భాస్కర్ కి ఏకంగా ఐదు నెలల సమయం పట్టిందట. ఈ విషయాన్ని ఆయన ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.హీరోయిన్ తండ్రి పాత్ర కోసం సీనియర్ నటుడు నాజర్ అయితే బాగుంటుందని విజయ్ భాస్కర్ భావించారట. కానీ నిర్మాత స్రవంతి రవికిషోర్ మాత్రం ప్రకాష్ రాజ్ ను తీసుకోవాలని సూచించారట. కానీ అదే సమయంలో టాలీవుడ్ లో ప్రకాష్ రాజ్ పై బ్యాన్ విధించారు. దాంతో ముందుగా ఆయన లేని సన్నివేశాలను తీయాలని నిర్ణయించుకున్నారట. ప్రకాష్ రాజ్ పై నిషేధం ఎత్తేసిన వెంటనే ఆయనకు సంబంధించిన సీన్స్ పూర్తి చేశారట. వెంకటేష్ ప్రార్థన చేసే డైనింగ్ టేబుల్ సన్నివేశం తీసే సమయానికి అందరి డేట్స్ ఒకేసారి దొరకలేదట. ఆర్టిస్టుల డేట్స్ దొరికితే కెమెరామెన్ వేరే సినిమాలతో బిజీగా ఉండేవారట. దీంతో అందుబాటులో ఉన్న యాక్టర్స్ తో క్లోజప్ షాట్స్ తీసుకుంటూ వచ్చి, ఐదు నెలలకి ఆ సీన్ ని పూర్తి చేశారట."ఆ సీన్ ని ఐదుసార్లు తీశాం. మూడు షెడ్యూల్స్ లో షూట్ చేయాల్సి వచ్చింది. ఆర్తి అగర్వాల్ యూఎస్ వెళ్లిపోవాల్సి వస్తే, ముందుగా ఆమె షాట్స్ తీశాం. అప్పుడు ప్రకాష్ రాజ్ కి ఫిలిం ఛాంబర్ తో ఇష్యూ నడుస్తోంది. అది క్లియర్ అయిన తర్వాత ఆయనతో షూట్ చేశాం. సునీల్ బిజీగా ఉండటంతో, అతనికి సంబంధించిన పార్ట్ ని ఇంకోసారి చిత్రీకరించాం. వెంకటేష్ - ఎంఎస్ నారాయణ కాంబో సీన్స్ ఒకసారి చేశాం. ఇలా ఐదు సార్లు ఇద్దరు కెమెరామెన్లతో షూట్ చేశాం. ఆ ఒక్క సీన్ కి దాదాపు 5 నెలలు పట్టింది. అన్నీ కలిపితే చివరకి మీరు థియేటర్లలో చూసిన ఆ సన్నివేశం వచ్చింది. వెంకటేష్, ప్రకాష్ రాజ్ పెర్ఫార్మన్స్ ఇరగదీసారు" అని విజయ్ భాస్కర్ తెలిపారు.ఇకపోతే 'నువ్వు నాకు నచ్చావ్' సినిమా అప్పట్లోనే 93 కేంద్రాల్లో 50 రోజులు, 57 కేంద్రాల్లో 100 రోజులు, 3 కేంద్రాల్లో 175 రోజులు ఆడింది. ఆ సమయానికి ఇది ఆల్‌టైమ్ రికార్డ్. ఇప్పుడు రీరిలీజులో వెంకీమామ సినిమాకి ఎలాంటి స్పందన లభిస్తుందో చూడాలి.



# వంగా మార్క్ మెంటల్ మాస్ వైల్డ్ సర్ప్రైజ్..!




ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. ఈ చిత్రంలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. లాంగ్ హెయిర్, గుబురు గడ్డంతో, సిగరెట్ తాగుతూ, చేతిలో గ్లాస్‌తో ప్రభాస్ సరికొత్తగా కనిపించారు. వైట్ ప్యాంట్‌తో, షర్ట్ లేకుండా, ఒంటి నిండా గాయాలతో ఉన్న ప్రభాస్ లుక్ అభిమానులను ఆకట్టుకుంది. ఇది 'యానిమల్' సినిమాను మించి ఉంటుందని అంచనా వేస్తున్నారు. రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్ అనే భారీ యాక్షన్ మూవీ తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇదొక కాప్ డ్రామా. ఇందులో ప్రభాస్ ఒక పోలీసాఫీసర్ గా కనిపించనున్నారు. ఆయనకు జోడీగా త్రిప్తి దిమ్రి హీరోయిన్ గా నటిస్తోంది. ఇటీవలే పూజా కార్యక్రమాలతో ఈ మూవీ ప్రారంభమైంది. ప్రభాస్ బర్త్ డే స్పెషల్ గా రిలీజ్ చేసిన 'స్పిరిట్ - వన్ బ్యాడ్ హ్యాబిట్' ప్రోమో ఆకట్టుకుంది. 2026 న్యూ ఇయర కానుకగా తాజాగా ఫస్ట్ పోస్టర్ ను విడుదల చేశారు."ఇండియన్ సినిమా.... మీ అజానుబాహుడిని చూడు" అంటూ సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్' ఫస్ట్ పోస్టర్ ను సోషల్ మీడియాలో లాంచ్ చేశారు. ఇది వంగా మార్క్ ఫస్ట్ లుక్. ఇందులో ప్రభాస్ ఇంతకముందెన్నడూ చూడని సరికొత్త లుక్ లో సర్ప్రైజ్ చేశారు. లాంగ్ హెయిర్, గుబురు గడ్డంతో నల్ల కళ్లద్దాలు పెట్టుకొని రెబల్ గా కనిపిస్తున్నారు. నోట్లో సిగరెట్ పెట్టుకొని, ఒక చేతిలో మందు గ్లాస్ పట్టుకొని నిబడితే.. ఎదురుగ ఉన్న త్రిప్తి దిమ్రి లైటర్ వెలిగిస్తూ కనిపించింది. వైట్ ప్యాంటు వేసుకొని, షర్ట్ లేకుండా ప్రభాస్ బ్యాక్ సైడ్ లుక్ ని మాత్రమే చూపించారు. అతడి ఒంటి నిండా గాయాలు, గాయాలకు కట్టిన కట్లు చూస్తుంటే.. 'స్పిరిట్'లో ప్రభాస్ ఎంత వైల్డ్ గా ఉండబోతున్నారనేది తెలుస్తోంది. ఈ ఇంటెన్స్ పోస్టర్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. కచ్చితంగా 'యానిమల్'లో రణబీర్ కపూర్ పాత్రకు మించి ప్రభాస్ క్యారక్టర్ ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. ఇదే లుక్ తో బాక్సాఫీస్ ను తగలబెట్టబోతున్నారని కామెంట్స్ చేస్తున్నారు.'స్పిరిట్' చిత్రాన్ని టి-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ బ్యానర్లపై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పాన్ వరల్డ్ మూవీగా తెలుగుతో పాటు, ఇంగ్లీష్, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, చైనీస్, జపనీస్, కొరియన్ భాషల్లో రూపొందించనున్నారు. ఇందులో వివేక్ ఒబెరాయ్, ప్రకాష్ రాజ్, కాంచన కీలక పాత్రలు పోషిస్తున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం సమకూరుస్తున్న ఈ సినిమాకి భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

# చిరంజీవి 'మీసాల పిల్ల' మరో రికార్డ్..



మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వస్తున్న 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం సంక్రాంతి బరిలో నిలిచింది. ఈ సినిమాలోని 'మీసాల పిల్ల' పాట మొదట్లో విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ, మెల్లగా చార్ట్‌బస్టర్‌గా మారి సోషల్ మీడియాను ఊపేసింది. తాజాగా ఈ సాంగ్ యూట్యూబ్‌లో ఒక అరుదైన మైలురాయిని చేరుకుని రికార్డు సృష్టించింది. 2025లో చార్ట్ బస్టర్ గా నిలిచిన తెలుగు సినిమా పాటలు ఇవే.. మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మన శంకర వరప్రసాద్ గారు' సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై అభిమానుల్లో మంచి అంచనాలున్నాయి. ఇప్పటి వరకూ ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్లు, సాంగ్స్, టీజర్ వారిని విపరీతంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా 'మీసాల పిల్ల' పాట సెన్సేషన్ క్రియేట్ చేసింది. తాజాగా ఈ సాంగ్ ఓ మాసివ్ ఫీట్ అందుకుంది.'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ గా 'మీసాల పిల్ల' పాట విడుదలైంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూర్చిన ఈ గీతాన్ని ఉదిత్ నారాయణ్, శ్వేత మోహన్ కలిసి ఆలపించారు. భార్యాభర్తల మధ్య చిన్న చిన్న గొడవలు, అలకలు, బుజ్జగింపులు నేపథ్యంలో చిత్రీకరించిన ఈ పాటలో చిరంజీవి-నయనతార మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంది. చిరు గ్రేస్, సిగ్నేచర్ డాన్స్ మూమెంట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇవన్నీ సాంగ్ ను పెద్ద హిట్ చేశాయి. ఇప్పుడీ పాట యూట్యూబ్‌లో ఏకంగా 100 మిలియన్ల వ్యూస్‌ను దాటేసింది. నిజానికి 'మీసాల పిల్ల' పాటపై మొదట్లో సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ జరిగింది. ఎన్నో మీమ్స్ నెట్టింట వైరల్ అయ్యాయి. మెగాస్టార్ తో ఇలాంటి సాంగ్ ఏంటంటూ విమర్శించారు. అయితే ఈ పాట మెల్లిగా జనాలకి ఎక్కేసింది. ఎక్కడ చూసినా ఈ పాటే వినిపించింది. యూట్యూబ్ లో చాలా రోజుల పాటు ట్రెండింగ్ లో ఉంది. చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దవాళ్ల వరకూ అందరూ ఈ పాటకి కాలు కదుపుతూ రీల్స్ చేశారు. సినిమాకి బజ్ రావడానికి మీసాల పిల్ల ఒక కారణమైంది.'మీసాల పిల్ల' పాటకి యూట్యూబ్ లో పది కోట్లకి పైగా వ్యూస్ వచ్చాయి. కేవలం ఒక్క తెలుగులోనే ఇన్ని వ్యూస్ వచ్చాయి. దీంతో 2025లో బిగ్గెస్ట్ తెలుగు చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం సోషల్ మీడియాలో సంతోషం వ్యక్తం చేసింది.ఇక 'మన శంకర వరప్రసాద్ గారు' నుంచి విడుదలైన రెండో సింగిల్ 'శశిరేఖ' కూడా వేగంగా 35 మిలియన్ వ్యూస్ దాటింది. రీసెంట్ గా వచ్చిన మూడో పాట 'మెగా విక్టరీ మాస్' హైప్‌ను మరో లెవెల్‌కు తీసుకెళ్లింది. చిరంజీవి, వెంకటేష్ మాస్ డ్యాన్స్ అభిమానులకు విజువల్ ట్రీట్‌గా మారింది.నిజానికి 'మీసాల పిల్ల' పాటపై మొదట్లో సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ జరిగింది. ఎన్నో మీమ్స్ నెట్టింట వైరల్ అయ్యాయి. మెగాస్టార్ తో ఇలాంటి సాంగ్ ఏంటంటూ విమర్శించారు. అయితే ఈ పాట మెల్లిగా జనాలకి ఎక్కేసింది. ఎక్కడ చూసినా ఈ పాటే వినిపించింది. యూట్యూబ్ లో చాలా రోజుల పాటు ట్రెండింగ్ లో ఉంది. చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దవాళ్ల వరకూ అందరూ ఈ పాటకి కాలు కదుపుతూ రీల్స్ చేశారు. సినిమాకి బజ్ రావడానికి మీసాల పిల్ల ఒక కారణమైంది.'మీసాల పిల్ల' పాటకి యూట్యూబ్ లో పది కోట్లకి పైగా వ్యూస్ వచ్చాయి. కేవలం ఒక్క తెలుగులోనే ఇన్ని వ్యూస్ వచ్చాయి. దీంతో 2025లో బిగ్గెస్ట్ తెలుగు చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం సోషల్ మీడియాలో సంతోషం వ్యక్తం చేసింది.ఇక 'మన శంకర వరప్రసాద్ గారు' నుంచి విడుదలైన రెండో సింగిల్ 'శశిరేఖ' కూడా వేగంగా 35 మిలియన్ వ్యూస్ దాటింది. రీసెంట్ గా వచ్చిన మూడో పాట 'మెగా విక్టరీ మాస్' హైప్‌ను మరో లెవెల్‌కు తీసుకెళ్లింది. చిరంజీవి, వెంకటేష్ మాస్ డ్యాన్స్ అభిమానులకు విజువల్ ట్రీట్‌గా మారింది.

**2025లో టాప్ తెలుగు సాంగ్స్..**

సినిమా విజయానికి పాటలు ఎంతగా దోహదం చేస్తాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 2025 సంవత్సరం తెలుగు సినిమా సంగీతానికి మరో మైలురాయిగా నిలిచింది. ఒకవైపు ఫోక్ సాంగ్స్ ఉర్రూతలూగిస్తే, మరోవైపు బ్యూటిఫుల్ మెలోడీ గీతాలు ప్రేమికుల మనసును తాకాయి.. ఇంకోవైపు మాస్ సాంగ్స్ యూత్‌ను విపరీతంగా ఆకట్టుకున్నాయి. మంచి మ్యూజిక్ కి అదిరిపోయే డ్యాన్సులు తోడై మిలియన్ల వ్యూస్ తో యూట్యూబ్ ను షేక్ చేశాయి. లక్షల కొలదీ రీల్స్ తో మ్యూజిక్ ఫ్లాట్ ఫామ్స్ లో ట్రెండ్ క్రియేట్ చేశాయి. కొన్ని పాటలు రిలీజుకు ముందే కొన్ని ఇన్స్టంట్ చార్ట్ బస్టర్లుగా నిలిస్తే, మరికొన్ని సాంగ్స్ రిలీజ్ తర్వాత జనాల్లోకి బాగా వెళ్లాయి. సంక్రాంతి సీజన్ లో వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా పాటలు బాగా వైరల్ అయ్యాయి. బీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేసిన 'గోదారి గట్టు మీద రామసిలకవే' పాట ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యేకంగా చెప్పాలని పనిలేదు. యూట్యూబ్ లో లిరికల్ సాంగ్ కి 25 కోట్లకి పైగా వ్యూస్ వస్తే, వీడియో సాంగ్ ని 21 కోట్ల మంది చూశారు. ఇదే సినిమాలోని 'మీను', బ్లాక్ బస్టర్ పొంగల్ పాటలు కూడా సంగీత ప్రియులను అలరించాయి. 'తండేల్' సినిమాలోని 'బుజ్జితల్లి' పాట తెగ వైరల్ అయింది. 'హైలేస్సో హైలేస్సా', 'నమో నమః శివాయ' పాటలు కూడా కోట్లలో వ్యూస్ రాబట్టాయి. 'కోర్ట్' సినిమాలోని 'ప్రేమలో' సాంగ్ యూత్ ని మైమరిపించింది. 'మిరాయ్' మూవీలోని 'వైబ్ ఉంది బేబీ' పాట చార్ట్ బస్టర్ గా నిలిచింది. '8 వసంతాలు' చిత్రంలోని 'పరిచయమిలా' పాట యువ హృదయాలను మాయ చేసింది. 'తెలుసు కదా' సినిమాలోని 'మల్లిక గందా'.. 'ఓజీ'లోని 'సువ్వీ సువ్వీ', ఓజాస్ గంభీర టైటిల్ సాంగ్స్ కి మిలియన్ల వ్యూస్ వచ్చాయి. 'మ్యాడ్ స్క్వేర్' లోని 'మా లడ్డుగాని పెళ్లి'కి దాదాపు 7 కోట్ల వ్యూస్ వస్తే.. 'జామచెట్టుకు కాస్తాయ్ జామకాయలు' పాటను సుమారు 3 కోట్ల మంది వీక్షించారు. 'రాబిన్ హుడ్'లోని 'అదిదా సర్ప్రైజు'.. 'జూనియర్' లోని 'వైరల్ వయ్యారి' పాట.. 'డాకు మహారాజ్ 'లోని 'దబిడి దిబిడి' పాటలు కూడా తెగ వైరల్ అయ్యాయి. 'కూలీ' మూవీలోని 'మోనికా' సాంగ్.. 'పెద్ది' సినిమాలోని 'చికిరి చికిరి' సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేశాయి. 'కుబేర' చిత్రం నుంచి వచ్చిన 'పోయిరా మావా', 'నా కొడుకా' పాటలు కోట్లల్లో వ్యూస్ రాబట్టాయి. 'రాజు వెడ్స్ రాంబాయి' సినిమాలోని 'రాంబాయి నీమీద నాకు' పాట యూత్ లో ట్రెండ్ క్రియేట్ చేసింది. 'మహావతార్ నరసింహ'లోని 'నారాయణాయ నమో' సాంగ్ మిలియన్ల వ్యూస్ తో దూసుకుపోయింది. 'ది రాజాసాబ్'లోని 'సహనా సహనా'.. 'ఉస్తాద్ భగత్ సింగ్'లోని 'దేఖ్లేంగే సాలా'.. 'ఆంధ్ర కింగ్ తాలూకా', 'అఖండ 2' చిత్రాల్లోని పాటలూ సంగీత ప్రియుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. పైన చెప్పుకున్న సినిమాల్లో కొన్ని ఇప్పటికే రిలీజ్ అవగా..మరికొన్ని 2026లో విడుదల కానున్నాయి.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com